క్లుప్తంగా

పీడీఎస్ బియ్యం పట్టివేత

గుర్రంపోడు : మండలంలోని చామలేడు గ్రామం లో అక్రమంగా 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బి.శివప్రసాద్ తెలిపారు. ఇన్చార్జ్ డీలర్‌గా ఉన్న బొమ్ము వెంకటేశ్వర్ల వద్ద నుంచి కనగల్ బియ్యం వ్యాపారీ వెంకన్న తన వాహనంలో తరలిస్తుండగా సమాచారం మేరకు బియ్యం పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. సివిల్ సప్లయ్ ఆర్ఐ హాబీబ్‌తో పంచనామా చేయించి బియ్యం సీజ్ చేసినట్లు తెలిపారు.

ఓటరు నమోదుపై స్పెషల్ డ్రైవ్

హాలియా : అనుముల మండంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్న తహసీల్దార్ జయశ్రీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్ల నిండిన వారు అర్హులని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కోటి వృక్షోత్సవాన్ని జయప్రదం చేయాలి

పెద్దవూర : చలకుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని సంపద వనంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న కోటి వృ క్షోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్ కోరారు. ఉదయం 10 గంటలకు చేపట్టనున్న ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు విధిగా హాజరుకావాలన్నారు.

కొత్తనందికొండలో పశు వైద్యశిబిరం

అడవిదేవులపల్లి : మండలంలోని కొత్తనందికొండ గ్రామంలో శుక్రవారం పశుసంవర్థక శాఖ , గోపాల మిత్రల ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ పరశురాములు గర్భకోశ పరీక్షలు చేసి అవసరమైన చికత్స అందించారు. ఆవులు, గేదెలకు గర్భకోశ వ్యాధి నివారణ, వైద్యం, నట్టల నివారణ మందు తాగించారు. ఈ శిబిరంలో 59పశువులకు చికిత్స . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రమావత్ బాలు, రామకోటి, శివారెడ్డి, గోపాలమిత్రలు దేవ్‌సింగ్, ప్రభాకర్, రాంబాబు ఉన్నారు.

'శ్రీరామ కల్యాణ కానుక' అందజేత

వేములపల్లి : మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన తరి సైదులుసువర్ణ దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా శ్రీరామ కల్యాణ కానుకను ఎంపీటీసీ సంద్యాల శ్రీరాం రెడ్డి గురువారం రాత్రి అందచేశారు. గ్రామంలో పేదింటి ఆడబిడ్డల వివాహానికి తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సందనబోయిన చంద్రయ్య, ఉపసర్పంచ్ తరి సైదులు, వార్డు మెంబర్లు భిక్షం, చీమల వెంకన్న, జగన్, సంజీవ, క్రాంతి, మల్సూర్, శ్రీను, సైదులు పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలి

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ గృహలక్ష్మీ పథకం వర్తింపజేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు నూనె సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం దేవరకొండ మండలం తూర్పుపల్లి గ్రామంలో గృహలక్ష్మి దరఖాస్తుదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహలక్ష్మి పథకం అమలులో రాజకీయాలకు తావు లేకుండా అర్హులందరికీ వర్తింపజేయాలన్నారు. తూర్పుపల్లిలో అధికంగా పేదలు ఉన్నారని దాన్ని దృష్టిలో ఉంచుకోని అధికారులు పారదర్శకంగా అర్హులను ఎంపికచేయాలని కోరారు. ఆయన వెంట వెంకటయ్య, చంద్రయ్య, ఇద్దయ్య, ధనమ్మ, విజయ, పార్వతమ్మ పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి తహసీల్దార్‌గా సురేష్‌కుమార్


బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్

అడవిదేవులపల్లి : స్థానిక తహసీల్దార్‌గా శ్రీరాం సురేష్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం పని చేస్తున్న తహసీల్దార్ సైదానాయక్ యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీ కాగా సంగారెడ్డి జిల్లాలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న సురేశ్‌కుమార్ అడవిదేవుపల్లి తహసీల్దార్‌గా ఉద్యోగోన్నతిపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఆయనకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన పాస్టర్లు

మిర్యాలగూడ టౌన్ : స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాజేశ్వర్‌రావును శుక్రవారం నియోజకవర్గ పాస్టర్లు కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధీరావత్ రాగ్యానాయక్, పాస్టర్లు రమాబాయి, సుధారాణి, జనార్ధన్, అబ్రహాం, శ్యామేలు తదితరులు ఉన్నారు.

వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు


హాలియా : శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు చేస్తున్న మహిళలు

మిర్యాలగూడ : పట్టణంలోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్‌బీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చింత రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మన్నెం విజయలక్ష్మీ, శ్రీనివాస్‌రెడ్డి, కాంతికృష్ణకాంత్, వాసు, శ్రవణ్‌రెడ్డి, సుబ్బారావు, సక్రంనాయక్, తిరుమలగిరి వజ్రం, నాగరాజు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని విద్యానగర్‌లోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో శుక్రవారం అంగరంగా వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. మహిళలు ఉదయం నుంచి అమ్మవారి దేవాలయానికి పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు తదితర వస్తువులతో తరలివచ్చారు. అదే విధంగా పట్టణంలోని ముత్తిరెడ్డికుంటలో గల శ్రీసంతోషిమాత ఆలయం భక్తులతో కిటకిలాడింది. సామూహిక వరలక్ష్మి వ్రతాలకు మహిళలు భారీగా తరలివచ్చి సామూహిక వ్రతాలను ఆచరించారు. ఆలయం ప్రధాన అర్చకుల వేద మంత్రోత్సవాల మధ్య అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని శ్రీ మహిషాసురమర్దిని అమ్మవారు శుక్రవారం మహాలక్ష్మి అమ్మవారి రూపంలో భక్తులకు దర్శినం ఇచ్చింది. సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో భాగంగా మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వెల్లటూరి రాంమోహన్‌తో పాటు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి వాసవీ మాత ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఆలయంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో వ్రతాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంశెట్టి పాండరయ్య, నీలా లక్ష్మయ్య, చల్లా ధనంజయ్య, చండూరు వెంకట్వేర్లు, భక్తులు పాల్గొన్నారు.

హాలియా : మున్సిపాలిటీతో పాటు అనుముల మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హలియా మున్సిపాలిటీలోని హాలియా షిర్డీ సాయిమందిరం, సీతారామస్వామి ఆలయం, స్వయంభూ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మహాలక్ష్మి సహస్రనామ, కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం ఆలయంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక వరలక్ష్మీ వత్రాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ టౌన్ : ముత్తిరెడ్డికుంటలో


మిర్యాలగూడ : భక్తులకు అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు


కొండమల్లేపల్లి : సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో పాల్గొన్న మహిళలు

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- డీసీహెచ్ఎస్ మాతృనాయక్


ఆస్పత్రిలో వివరాలు సేకరిస్తున్న డీసీహెచ్ఎస్

దేవరకొండ : దేవరకొండ ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీసీహెచ్ఎస్ మాతృనాయక్ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం దేవరకొండ ప్రాంతీయ ఆస్పత్రిని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉదయం ఆస్పత్రికి చేరుకున్న ఆయన ఆలస్యంగా విధులకు హాజరయ్యే సిబ్బంది వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు వైద్యులు, వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని సూచించారు. రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. అనంతరం ఆస్పత్రిలోని ఆయా వార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఆస్పత్రికి అవసరమైన పరికరాలకు సంబంధించి వివరాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ రాములునాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.ఆయన వెంట ఆస్పత్రి వైద్యులున్నారు.

ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి


నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు బంటు కవిత, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు దశరథనాయక్, డివిజన్ యాదవ సంఘం కార్యదర్శి మురళీయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రవీంద్ర భారతి ఉన్నత పాఠశాలలో బీపీ మండల్ 105వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల కోసం మండల్ కమిషన్ ప్రతిపాదించిన 40 అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 50శాతం వరకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీలను విస్మరిస్తున్న పాలక పార్టీలకు త్వరలోనే తగిన బుద్ధి చెప్పుతామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జ్వాల వెంకటేశ్వర్లు, సురేష్‌యాదవ్, అంజి యాదవ్, సురేష్, కిరణ్, పాఠశాల కరస్పాండెంట్ మధుసూధన్‌రెడ్డి, రామ్‌రెడ్డి, రమాదేవి, ఆసిఫ్, విజయలక్ష్మి, దీపిక, పద్మ, సుమలత, పద్మ దీపిక, సుమలత, కందుల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణం ఆపాలని వినతి


ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న డీఎస్పీ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : నందిపాడులోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఉన్న స్థలంలో బస్తీ దవాఖాన కడుతున్నారని వెంటనే ఆ భవన నిర్మాణాన్ని నిలిపి వేరే చోట నిర్మించాలని కోరుతూ ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాజశేఖర్‌మహారాజ్ మాట్లాడుతూ ఇప్పటికే స్కూల్ పక్కనే హిందూ శ్మశాన వాటిక ఉందని, ఆ ప్రాంతంలోనే ముత్యాలమ్మ గుడి ఉందని వాటితో స్కూల్ విద్యార్థులు అసౌకర్యానికి గురవతున్నారని పేర్కొన్నారు. అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిర్మాణం చేయడం వల్లన ఆ విగ్రహం కనిపించకుండా ఉంటుందన్నారు. నందిపాడులో ఇంకా కొన్ని చోట్ల ప్రభుత్వ స్థలం ఉందని అధికారులు స్పందించి ఆస్పత్రి భవనం మార్చి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో రాందాస్, నాగరాజు, శంకర్ తదితరులున్నారు.

జైవీర్‌రెడ్డి గెలవాలని చెర్వుగట్టుకు పాదయాత్ర


పాదయాత్ర చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

నిడమనూరు : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కుందూరు జైవీర్‌రెడ్డి గెలుపొందాలని కోరుతూ మండలంలోని వేంపాడ్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం చెర్వుగట్టు వరకు పాదయాత్ర చేశారు. నాగార్జునసాగర్ అసెంబ్లీ టికెట్ కోసం గురువారం కుందూరు జైవీర్‌రెడ్డి దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే. కొన్నాళ్లుగా నియోజకవర్గంలో జైవీర్‌రెడ్డి విస్తృతంగా పర్యటనలు జరుపుతున్నారు. నిడమనూరు మండలం వేంపాడ్‌కు చెందిన యువకులు బైరోజు నవీన్ చారి, సిరసనగండ్ల అంజయ్య, ప్రణయ్, బైరోజు కార్తీక్ చారి, వెంపటి నిఖిల్, రాగం శివలు శుక్రవారం గ్రామం నుంచి చెర్వుగట్టు దేవస్థానం వరకు పాదయాత్ర చేశారు. అనంతరం అక్కడ గుడిలో పూజలు చేశారు. పాదయాత్ర చేసిన వారినికి నిడమనూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లఅంకతి తస్యం, నర్సింగ్ విజయ్ కుమార్, మట్టారెడ్డిలు సంఘీబావం తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీదే అధికారం


మిర్యాలగూడ టౌన్ : సమావేశంలో మాట్లాడుతున్న గార్గే


పెద్దవూరలో మాట్లాడుతున్న నవీన్

పెద్దవూర : తెలంగాణ లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని కర్ణాటక బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నవీన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రజలకు మాయ మాటలతో అరచేతిలో స్వర్గం చూపిస్తు పబ్బం గడుపుతున్నాడన్నారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఒక్క రూపాయితో రుణమాఫీ నిలిచిపోయిన రైతులు రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది ఉన్నారని, వీరికి ఎప్పుడు వర్తింపజేస్తారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంకణాల నివేదితారెడ్డి, డాక్టర్ పానుగోతు రవినాయక్, కొంపెల్లి శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ చలమల వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఏరుకొండ నర్సింహా, నాయకులు ఆంజనేయులు, నరేష్, గోవింద్, వెంకట్‌రెడ్డి, చెన్నం గంగా, పద్మ, శివ, తిరుపతయ్య, గోవింద్, అంజయ య, శంకర్, రామకృష్ణ, ప్రసాద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీదే అధికారం అని ఉత్తరప్రదేశ్‌మాజీ మంత్రి, ఘాజియాబాద్ ఎమ్మెల్యే అతుల్ గార్గే అన్నారు. శుక్రవారం పట్టణంలోని నందిపాడులోని బృందావన్ గార్డెన్‌లో అసెంబ్లీ స్థాయి ×పార్లమెంటు ప్రవాస్ యోజన₹ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పల్లె నుంచి పట్నం వరకు బీజేపీకి మంచి ఆదరణ ఉందని, ఆ ఆదరణను దృష్టిలో పెట్టుకుని పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఓటర్లతో మమేకమై కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరించాలన్నారు. అనంతరం ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియామకమై న కనపర్తి సత్యప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ బాణావత్ రతన్‌సింగ్‌నాయక్‌ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, నాయకులు పురుషోత్తంరెడ్డి, రమేష్, విష్ణువర్ధన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్యాం, విద్యాసాగర్, సత్యప్రసాద్, లచ్చిరెడ్డి, రాం ప్రసాద్, రామచంద్రారెడ్డి, అనంతయ్య, గిరి, యాదగిరి, రాజిరెడ్డి, వేణు, జానకిరాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,సైదులు పాల్గొన్నారు.


చందంపేట : మాట్లాడుతున్న ప్రభుచౌహాన్

చందంపేట : రాబోయేది బీజేపీ ప్రభుత్వమని కర్నాటక మాజీ మంత్రి, ప్రస్తుత ఔరా ఎమ్మెల్యే ప్రభు చౌహాన్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా చందంపేట మండలంలోని పోలేపల్లిలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. మండల అధ్యక్షుడు పాత్లావత్ ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలునాయక్, సురేష్, అంకూరి నర్సింమ, రాములు, ఏటి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ కార్యదర్శిగా రామలింగం


పోలెబోయిన రామలింగం

నిడమనూరు : బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యదర్శిగా మండలంలోని మారుపాకకు చెందిన పోలెబోయిన రామలింగం నియమితులయ్యాడు. శనివారం నల్లగొండలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దుడుక లక్ష్మీనారాయణ ఆయనకు నియామక పత్రం అందజేశారు. అదేవిధంగా నిడమనూరు మండల కార్యదర్శిగా మారుపాకకు చెందిన పోలేబోయిన అంజయ్యను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో బీసీల సమస్యల పరిస్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తమ నియామకానికి సమకరించిన నియోజకవర్గ అధ్యక్షుడు ముత్యాలు, జనరల సెక్రెటరీ పిల్లిరాజు, మారం శ్రీనివస్, మారు ప్రసన్నలకు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న నాయకులు, దివ్యాంగులు

వేములపల్లి : రాష్ట్రంలోని దివ్యాంగులకు రూ.3016 నుంచి రూ.4016పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మండలంలోని మొల్కపట్నం గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కానుగుల రాములు, జెర్రిపోతుల నాగేందర్, దివ్యాంగులు నాగరాజు, సైదులు, దాసరి లింగయ్య, శేఖర్, రాణి, నాగమణి, పాలకూరి సాయికుమార్, గంగమ్మ, లింగమ్మ, సైదులు, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు గజమాలతో సత్కారం


గజమాలతో సత్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకు మూడో సారి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు యడవెల్లి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు. అనంతరం ఆయన ట్లాడుతూ..భాస్కర్‌రావు పేరును ప్రకటించడంతోనే మిర్యాలగూడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలిచినట్లేనని ఇక మిగిలింది వచ్చే మెజార్టీపైనే చర్చ అని, గతంలో కంటే రెట్టింపు మెజార్టీతో గెలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలుగుబెల్లి నాగరాజు, పగిడిమర్రి నాగేంద్రచారి, శ్రీరాంరెడ్డి, పట్టాభి, నర్సయ్య, అరుణ్, ఝాన్సి, దుర్గాప్రసాద్, అరవిందరెడ్డి, బంటు శ్రీనివాస్, విష్ణు, నవీన్ తదితరులున్నారు.

మిర్యాలగూడ నుంచి 17మంది దరఖాస్తు


దరఖాస్తు చేసుకుంటున్న రఘువీర్‌రెడ్డి

మిర్యాలగూడ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసే వారిని దరఖాస్తు చేసుకోవాలని టీపీసీసీ పిలుపునిచ్చింది. దీంతో మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి అవకాశం కల్పించాలని శుక్రవారం వరకు 17మంది ఆశావహులు టిక్కెటు కోసం గాంధీభవన్‌లో దర ఖాస్తు చేసుకున్నారు. వారిలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, రఘువీర్‌రెడ్డి, అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్), పగిడి రామలింగయ్యయాదవ్, చిరుమర్రి కృష్ణయ్య, ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఎండీ జాని, బెజ్జం సైదులు, నూకల వేణుగోపాల్‌రెడ్డి, చిలుకూరి బాలు, తమ్మడబోయిన అర్జున్, పుట్టల కృపయ్య, గుండు నరేందర్‌గౌడ్, నాగునాయక్, జటంగి వెంకటనర్సయ్య యాదవ్, యువ నాయకుడు చల్లా తేజ, ఉన్నారు.

అన్ని దానాల్లో రక్తదానం మిన్న

నల్లగొండ : అన్ని దానాల్లో రక్తదానం ఎంతో గొప్పదని నల్లగొండ డీఎస్పీ ఎం.శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు రవిశంకర్ గురూజీ సౌజన్యంతో ఓ న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ పట్టణంలో చంద్రయాన్‌-3 విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛానల్ కార్యాలయం ఎదుట ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి డీఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇమ్రాన్ సత్తార్, బ్లడ్ బ్యాంక్ టెక్నికల్ సూపర్‌వైజర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం


కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ టౌన్ : పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, కౌన్సిలర్లు ఎలియాస్, జావీద్‌లతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులున్నారు.

రెండో ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

నల్లగొండ టౌన్ : తక్కువ వేతనంతో 20 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న రెండో ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట రెండో ఏఎన్ఎంలు టెంట్ కింద వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం అహర్నిషలు పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు రత్నకుమారి, కార్యదర్శి నర్సమ్మ, విజయలక్ష్మి, ప్రమీల, అలివేలు, హైమావతి, ధనలక్ష్మి, గీతారాణి, అనిత, మంజుల, సునిత, వెంకటమ్మ, కళావతి, కాంతమ్మ, సుశీల, సత్యమ్మ, జయంతి, వినోద, గీత, ఉమారాణి, సంధ్యారాణి, సులోచన, లెనిన్ పాల్గొన్నారు.

కళాకారులకు గుర్తింపు కార్డులివ్వాలి


మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న నర్సింహ

దేవరకొండ : అర్హులైన కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులివ్వాలని ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ కోరారు. పడ్మట్‌పల్లి గ్రామంలో గత 20రోజులుగా కోలాటం నేర్చుకుంటున్న మహిళలకు ఆయన శుక్రవారం చీరలను పంపిణీ చేసి మాట్లాడారు. రోజు రోజుకు అంతరించిపోతున్న గ్రామీణ కళలకు జీవం పోయాలని, సాంస్కృతిక రంగాన్ని కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లా రంగారెడ్డి, కిన్నెర యాదయ్య, కాటం గోవర్ధన్, పల్లె కృష్ణయ్య, పల్లె యాదయ్య,పల్లె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

లక్షల్లో ఆదాయం.. అభివృద్ధి శూన్యం

- కల్లెపల్లి మైసమ్మ ఆలయంలో వసతులు కరువు


కల్లెపల్లి మైసమ్మ ఆలయం

మిర్యాలగూడ : దామచర్ల మండలంలోని కల్లెపల్లి బంగారు మైసమ్మ తల్లి ఆలయానికి రూ. లక్షల్లో ఆదాయం వస్తున్నా ఆలయంలో కనీస వసతులు కల్పించలేదు. దేవాదాయశాఖ పరిధిలో ఉన్న ఈ ఆలయానికి ప్రతి ఆది, గురువారాల్లో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. ప్రతినెలా హుండీ, కానుకల ద్వారా సుమారు రూ.2లక్షలు వస్తుండగా ప్రతి ఏడాది కొబ్బరికాయలు, దున్నపోతుల సేకరణ వంటి వేలం నిర్వహించగా సుమారు రూ.30లక్షల వరకు వస్తున్నాయి. కాని ఆలయ అభివృద్ధికి దేవాదాయశాఖ అధికారులు కృషి చేయకపోవడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన అమ్మవారి ఆలయం చుట్టూ కనీసం ప్రహరీ కూడా లేదు. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో భక్తులు అసహనానికి గురవుతున్నారు. ఆలయానికి సంబంధించి రూ.1కోటీ నిధులు నిల్వ ఉన్నాయి. రూ.40లక్షలతో ఆలయ పునర్నిర్మాణం, గోపురం పనులు చేపట్టేందుకు ఆరు నెలల క్రితం దేవాదాయశాఖ టెండర్లు పిలవగా కాంట్రాక్టర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాడు. ఆలయం చుట్టూ ప్రహరీ నిర్మించి పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని పలువురు భక్తులు కోరుతున్నారు. ఈ విషయంపై ఆలయ ఈఓ కొండారెడ్డి వివరణ కోరగా.. అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. భక్తుల ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.